# ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**9963891967**



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం, ఏప్రిల్ 29, 2026 పేజీలు: 4


# పెట్రోల్ "పరేషాన్"

- చాలా బంకుల్లో వెలుస్తున్న 'నో స్టాక్' బోర్డులు
- కొన్నిచోట్ల పెట్రోల్ బంకులో బారులు తీరుతున్న వాహనదారులు
- అయోమయానికి గురవుతున్న ప్రయాణికులు




**ప్రజా జ్యోతి ఆర్మూర్: ఏప్రిల్ 28 :** సగటున సాధారణ ప్రయాణికుడికి పెట్రోలు కష్టాలు తప్పడం లేదు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా మాత్రమే కాకుండా ఆర్మూర్ డివిజన్ లో కొన్నిచోట్ల పెట్రోల్ బంకుల వద్ద పెట్రోల్ పోయించుకునేందుకు వాహనదారులు క్యూ కడుతుండగా, మరికొన్ని చోట్ల స్టాక్ లేదంటూ నో స్టాక్ బోర్డులు పెట్టి చేతులెత్తేస్తున్నారు పెట్రోల్ బంకు యజమానులు. మొన్నటి వరకు ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావంతో పెట్రోల్ కష్టాలు వచ్చాయని భావించిన ప్రయాణికులు ప్రస్తుతం మార్కెట్లో ఎందుకు కొరత ఏర్పడుతుందో అర్థం కాక, తికమక పడుతున్నారు. డివిజన్ లోని అన్ని మండలాల పరిధిలో ఉన్న పెట్రోల్ బంకులలో పెట్రోల్, డీజిల్ కొరతతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం రద్దీగా ఉండే బంకులు సైతం మూత పడడంతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ఇంధన కొరతతో ముందు జాగ్రత్తగా ప్రయాణికులు క్యాన్లలో పెట్రోల్, డీజిల్ ముందు జాగ్రత్తగా స్టాక్ చేసుకుంటున్నారు. గతంలో క్రెడిట్ పై ఇందన సరఫరా చేసి పెట్రోల్ బంకులు ప్రస్తుతం ఇందన కొరతతో నగదు చెల్లించిన, పెట్రోల్.. డీజిల్ ను ఇవ్వడం లేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా

# శిశుభద్రతపై అవగాహన



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 28. (ప్రజాజ్యోతి)** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా కొనసాగుతున్న 99 రోజుల కార్యక్రమంలో శిశుభద్రత మరియు శిశు రక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం కామారెడ్డి జిల్లాలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండడం, బాల్య వివాహాల నిర్మూలన, పిన్న వయసులో గర్భధారణల నివారణ, పరారీలో ఉన్న పిల్లల రక్షణ వంటి



### ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే

# చర్యలు

**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.**
**-ఐకేపీ ఏపీఎంకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశం**



భీంగల్, ఏప్రిల్ 28 ప్రజాజ్యోతి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యంపై కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల అలసత్వం వహించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ, భీంగల్ మండల ఐకేపీ ఏపీఎంకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. భీంగల్ మండలం పల్లికొండ, భీంగల్ గ్రామాలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్

# సాంపల్లి చెరువు అలుగు కాలువ పూడ్చివేత

- మితిమీరుతున్న సర్పంచి కుటుంబ సభ్యుల ఆగడాలు
- అలుగు నీరు వస్తే ఎటు వెళ్లాలని ఆవేదన చెందుతున్న గ్రామస్థులు



# సాంపల్లి చెరువు అలుగు కాలువ పూడ్చివేత

**డిచ్ పల్లి, ప్రజాజ్యోతి,**

గ్రామానికి రక్షణగా ఉండాల్సిన సర్పంచ్ కుటుంబ సభ్యులు ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారు. ఏకంగా చెరువు అలుగు కాలువనే ట్రాక్టరుతో అదే చెరువు మట్టిని తెచ్చి పూడ్చి వేస్తుండటం గ్రామస్తుల్ని విస్మయానికి గురి చేస్తుండటం గమనార్హం. అలుగు కాలువ స్థలం తాము కొనుగోలు చేశామని, అందుకే పూడుస్తున్నట్లు ప్రశ్నించిన వారిపై సర్పంచ్ కుటుంబ సభ్యులు బెదిరింపులకు పాల్పడుతున్నట్లు డిచ్ పల్లి మండలం సాంపల్లి వాసులు ఆరోపిస్తున్నారు.

**అలుగు నీరు పారేదెట్ల..?**

సాంపల్లి గ్రామానికి పెద్ద దిక్కుగా సామ్ చెరువు పూర్వ కాలం నుంచి ఆదుకుంతోంది. అలుగు పారే కాలువ స్థలశీలో... ప్రస్తుతం సర్పంచి కుటుంబ సభ్యులు పూడ్చి వేస్తుండటంతో వర్షాకాలంలో ఈ చెరువు నిండితే అలుగు నీళ్లు పంట పొలాల్లోకి చేరే ప్రమాదం పొంచి ఉందని ఆయకట్టు అన్నదాతలు, గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

**ఉపాధిహామీ పనుల మట్టి వాడకం:**

ఉపాధిహామీ పథకంలో భాగంగా చెరువులో కూలీల ద్వారా తీసిన మట్టిని ట్రాక్టర్లల్లో నింపి అవసరమైన రైతుల పొలాల్లో పోయడం అందరికీ తెలిసిన విషయం. కానీ నిబంధనలకు విరుద్ధంగా ఉపాధిహామీ పనుల్లో కూలీలతో తీయించిన మట్టిని అధికార బలం చూసుకుని సర్పంచ్ కుటుంబ సభ్యులు అలుగు పారే కాలువలో పోస్తూ పూడ్చివేస్తున్నట్లు స్థానికులు వాపోతున్నారు. ఉపాధిహామీ పనుల మట్టి అలుగు కాలువ పూడుస్తున్నా

గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడం లేదని విమర్శలు తీవ్రమాయ్యాయి. గ్రామంలో ఎలాంటి విషయం జరిగినా ఇట్టే స్పందించే వీడీసీ కమిటీ సభ్యులు ఈ అంశంలో మౌనం పాటించడం వెనుక మర్మం ఏమై ఉంటుందోననే అనుమానం వ్యక్తం అవుతోంది. వీడీసీ కమిటీలో సర్పంచి కుటుంబంలోని ఒక వ్యక్తి కీలకంగా వ్యవహరిస్తూ అన్నింట్లో పెత్తనం చెలాయించడం ఇందుకు కారణంగా అందరు భావిస్తున్నారు. వీడీసీ కమిటీ సభ్యులు గ్రామంలో కొందరికి వత్తాసు పలుకుతున్నట్లు గ్రామస్థులు గుసగుసలాడుతున్నారు.

చెరువు అలుగు గ్రామానికి సంబందించిన అంశమని పక్కనున్న భూములకు నష్టపోయే ప్రమాదం ఉందని,దీనిపై వీడీసీ, గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆలోచించాలని గ్రామస్థులు పేర్కొశీటున్నారు. సాంపల్లి సామ్ చెరువు అలుగు కాలువ పూడ్చివేత విషయంపై తహసీల్దార్ కు, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు చెరువు ఆయకట్టు బాధిత రైతులు కొందరు గ్రామ వాట్సాప్ గ్రూపులో ఫోటోలు, వీడియోలు పోస్టు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



ఇలా త్రిపాఠి మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా పల్లికొండ కొనుగోలు కేంద్రం నిర్వహణ లో లోటుపాట్లు నెలకొని ఉండడాన్ని కలెక్టర్ గమనించారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయకపోవడం, రిజిస్టర్ అందుబాటులో లేకపోవడం వంటి లోపాలను గుర్తించిన కలెక్టర్ కేంద్రం నిర్వాహకులపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వహణ తీరు ఇలాగే ఉంటే కమీషన్ నిలిపివేస్తామని, వచ్చే సీజన్ నుండి సెంటర్ ను కేటాయించబోమని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడం లేదని ఏపీఎం కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. రైతుల ప్రయోజనాలతో ముడిపడిన అంశాలలో విధుల పట్ల నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తెచ్చిన రైతులను పలుకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మాయిశ్చర్ యంత్రం ద్వారా తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ధాన్యం బస్తాలను తూకం వేస్తున్న వేయింగ్ మిషన్ పనితీరును నిశిత పరిశీలన జరిపారు. తరుగు, కోత వంటివి లేకుండా, రైతులు ఏ దశలోనూ నష్టపోకుండా పక్కాగా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. 17శాతానికి లోబడి తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం జరిపించి, మిల్లులకు తరలించాలని సూచించారు. వెదర్ యాప్ ఆధారంగా వాతావరణ పరిస్థితుల గురించి ముందస్తుగానే రైతులకు వివరాలు తెలియజేస్తూ వారిని అప్రమత్తం చేయాలన్నారు. ట్రక్ షీట్లను వెంటదివెంట తెప్పించుకుంటూ, ట్యాబ్ ఎంట్రీలను వేగంగా జరిపించాలని, తద్వారా సకాలంలో రైతుల ఖాతాలలో బిల్లులు జమ అవుతాయని అన్నారు. తహసిల్దార్లు, వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్తాయిలో కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ, నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, డీసీఓ శ్రీనివాస్, ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్,తహసిల్దార్ ఎం.కిరణ్,స్థానిక అధికారులు ఉన్నారు.

# ఫారెస్ట్ అధికారి బైకును తగలబెట్టిన దుండగులు



**సిరికొండ( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 28**

సిరికొండ మండలంలోని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ లచ్చయ్య బైకును గుర్తుతెలియని వ్యక్తులు తగలబెట్టినట్లు శ్రీతెలిపారు వీధుల్లో భాగంగా బీట్ ఆఫీసర్ తో కలిసి ఉదయం ఫారెస్ట్ లోకి వెళ్ళగా కలప, భూమి స్మగ్లర్లు, ఏకంగా ఫారెస్ట్ అధికారుల ప్రభుత్వానికి సంబంధించిన బైక్ ను తగలబెట్టిన వైనం అటవీ అధికారుల మానసిక ధైర్యం పై దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన స్మగ్లర్లను పట్టుకుని ప్రభుత్వానికి అప్పజెప్పుతామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కే నర్సింగరావు తెలిపారు సంఘటన జరిగిన స్థలాన్ని స్థానిక సిరికొండ ఎస్సై జె రామకృష్ణ ఆధ్వర్యంలో పరిశీలించి కేసు నమోదు చేయించారు ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసినవారిని త్వరలో పట్టుకొని కఠినంగా శిక్షిస్తామని భవిష్యత్తులో మరి ఎవరు ఇలాంటి తప్పు చేయకుండా చూస్తామని ఫారెస్ట్ అధికారి కే నర్సింగరావు తెలిపారు

## తపాలా కార్యాలయం, స్థలం సమస్య పై కలెక్టర్‌కు వినతి.



**భీమ్‌గల్ , ఏప్రిల్ 28 ప్రజాజ్యోతి**

భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో తపాలా కార్యాలయం నిర్మాణానికి భూ సమర్పణ చేయాలని భీంగల్ కౌన్సిలర్ నీలం రవి కోరారు. మంగళవారం మండలం లోని, పలు ,గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను పరిశీలించడానికి వచ్చిన నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా. త్రిపాఠి ని కలిసి, సమస్యను విన్నపించాడు. గత సంవత్సరంలో సర్వ, సమాజ్, అభివృద్ధి కమిటీ, అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన తను పట్టణంలో పోస్ట్ ఆఫీస్ కార్యాలయం నిర్మించాలని కోరగా, స్పందించిన అప్పటి జాయింట్ కలెక్టర్ తపాలా కార్యాలయానికి సంబంధించిన స్థలాన్ని భూ సమర్పణ చేయాలని అప్పటి తహశీల్దార్ ను ఆదేశించినప్పటికీ ఇప్పటివరకు భూ సమర్పణ చేయలేదని జిల్లా కలెక్టర్ కు విన్నపించుకున్నాడు.ఇట్టి విషయం పై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు నీలం రవి తెలిపారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా

# శిశుభద్రతపై అవగాహన

అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అలాగే శిశు సంరక్షణ సంస్థలోని పిల్లలకు ధృవపత్రాల పంపిణీతో పాటు ఆడపిల్లలకు సైకిళ్లు అందజేశారు.మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.పిల్లల రక్షణలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పనిచేస్తోందని తెలిపారు.సమాజంలో మార్పు రావాలంటే ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అన్నారు.మాదక ద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు అవగాహన కార్యక్రమాలు మరింత విస్తరించాలని సూచించారు.బాల్య వివాహాలు, పిన్న వయసులో గర్భధారణలను అరికట్టేందుకు కఠిన చట్టాలు అమలు చేస్తున్నామని, వాటిపై ప్రజలకు అవగాహన కల్పించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.శిశు సంరక్షణ సంస్థల్లో ఉన్న పిల్లలకు అన్ని సౌకర్యాలు కల్పించి, వారు సమాజంలో మంచి స్థాయికి ఎదగడానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అనిత రామచంద్రన్ ఉమెన్స్ వెల్ఫేర్ సెక్రెటరీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అడిషనల్ కలెక్టర్,విక్టర్,మధుమోహన్, మున్సిపల్ ఛైర్ పర్సన్,ఇప్పఉమా శ్రీనివాస్ , గ్రంధాలయ చైర్మన్, మద్దిచంద్ర కాంత్,అధికారులు, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



# గాంధారిలో సమాఖ్య సమావేశం

**గాంధారి ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో మంగళవారం సమాఖ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు. గ్రామ సంఘాల అభివృద్ధి, సమాఖ్య కార్యకలాపాల పురోగతి, సభ్యుల భాగస్వామ్యం వంటి విషయాలపై అధికారులు, ప్రతినిధులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ఈ సమావేశానికి మండల సమైక్య అధ్యక్షురాలు, ఓబీల గ్రామ సంఘాల అధ్యక్షులు, ఏపిఎం ప్రసన్న కుమార్, సీసీలు, మండల సమైక్య అకౌంటెంట్, స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు .



# కలెక్టరేట్ సమీక్షా సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 28. (ప్రజాజ్యోతి)**
మంత్రి డి. అనసూయ అధ్యక్షత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్ , జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా అధికార యంత్రాంగం పాల్గొన్నారు.జిల్లాలో తాగునీటి సరఫరా, సాగునీటి పరిస్థితి, సివిల్ సప్లై, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఎండాకాలంలో వడదెబ్బల నివారణ చర్యలు, అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న 99 సంక్షేమ, అభివృద్ధి పథకాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని, గ్రామ పంచాయతీలు అభివృద్ధి పథం లో ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.
ఎండాకాలం నేపథ్యంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆరోగ్య శాఖను అప్రమత్తం చేశారు. ప్రతి గ్రామానికి తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సాగునీటి అవసరాలను సమయానికి తీర్చాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆలస్యం లేకుండా పనులను వేగవంతం చేసి అర్హులందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని పేర్కొన్నారు.
ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తే జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో నిలుస్తుందని పేర్కొన్నారు. సివిల్ సప్లై వ్యవస్థలో లోపాలు లేకుండా పేద ప్రజలకు నాణ్యమైన సరుకులు అందించాలని, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎండాకాలంలో వడదెబ్బల నివారణకు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని




అన్నారు.జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమన్వయంతో జిల్లాలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తాగునీటి, సాగునీటి ప్రాజెక్టులను సమర్థవంతంగా అమలు చేస్తే రైతులకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని సూచించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికార యంత్రాంగం స్పందించాలని కోరారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి లో ఎండ తీవ్రతను అధిగమించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, గ్రామ పంచాయతీ, వివిధ శాఖల్లో, కార్యాలయాల్లో మంచి నీటి వసతి కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లా అభివృద్ధి లక్ష్యంగా అందరూ సమన్వయంతో పని చేయడం జరుగుతున్నదని తెలిపారు.

# దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 28. (ప్రజాజ్యోతి)**
తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో విద్యార్థులు, దివ్యాంగుల కోసం సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మంత్రి సీతక్క పాల్గొని అందజేశారు.
ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ , జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్హులైన 64 మంది దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలు, బ్యాటరీ ట్రైసైకిళ్లు పలు సహాయక ఉపకరణాలను అందజేశారు.కార్యక్రమంలో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం అందిస్తున్న సహాయంపై కృతజ్ఞతలు తెలిపారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని తెలిపారు. దివ్యాంగులు సమాజంలో స్వయం సమృద్ధిగా జీవించేలా చేయడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.విద్యార్థులకు దివ్యాంగులకు అవసరమైన సహాయ ఉపకరణాలు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.
ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని సూచించారు.
ప్రభుత్వ సలహాదారులు,ఎంపీ జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో వెనుకబడకుండా ముందుకు సాగేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు.
ద్విచక్ర వాహనాలు, ట్రైసైకిళ్లు వారికి ఉపాధి అవకాశాలు మ,స్వయం ఆధారిత జీవనానికి తోడ్పడతాయని అన్నారు.
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని సంకల్పం వ్యక్తం చేశారు.ది వ్యాంగుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పథకాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అనిత రామచంద్రన్, ఉమెన్స్ వెల్ఫేర్ స్టేట్ సెక్రెటరీ , ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూభారతి భూ సర్వే సమావేశం

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 28**
బీబీపేట మండలం లోని తుజాల్ పూర్ గ్రామంలో మంగళవారం రోజున మండల అభివృద్ధి అధికారి పూర్ణచంద్ర రెడ్డి కుమార్ భూ భారతి భూ సర్వే సమావేశాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, భూ సంబంధిత అంశాలు, ప్రజా సమస్యలపై సమీక్ష నిర్వహించారు. అధికారులు గ్రామ ప్రజలకు అవసరమైన సూచనలు చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్, ప్రత్యేక అధికారి శ్రీనివాస్, మండల రెవెన్యూ అధికారి గంగాసాగర్, తదితరులు గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## కాలభైరవుడికి 108 రకాల స్వీట్లు అలంకరణ

**రామారెడ్డి ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి– రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న దక్షిణ కాశీగా పిలువబడుతున్న శ్రీ కాలభైరవ స్వామి వారికి వైశాఖ మాసం సందర్భంగా రెండవ మంగళవారం స్వామివారికి 108 రకాల స్వీట్లు తినుబండారాలతో అలంకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఈవో ప్రభు రాంచంద్రం, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, నాగరాజు, భరత్, వేద పండితులు శ్రీనివాస్ శర్మ, మణిశర్మ, భక్తులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ



**బీబీపేట్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 28**
బీబీపేట మండలం లోని మల్కాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ రామగళ్ళ నాగరాజు టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామగళ్ళ నాగరాజు మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు ఇట్టి శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలను సర్పంచ్ నాగరాజు అభినందించారు. మరియు శిక్షణ అందించిన రజితను అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ రామగాళ్ళ నాగరాజు, రజిత, శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్ ను సన్మానించిన మాజీ జడ్పీటీసీ

**నాగిరెడ్డిపేట్, ఏప్రిల్28(ప్రజాజ్యోతి);**
నాగిరెడ్డిపేట తహశీల్దార్గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన బిక్షపతిని మాజీ జడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు.సన్మానించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య,పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



# కలెక్టరేట్ సమీపంలో 'సఖి' వన్ స్టాప్ సెంటర్ ప్రారంభించిన మంత్రి సీతక్క

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 28. (ప్రజాజ్యోతి)**

మహిళల భద్రత, సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి

మహిళల భద్రత, సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) తెలిపారు.

మంగళవారం సాయంత్రం కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'సఖి' వన్ స్టాప్ సెంటర్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హింసకు గురైన మహిళలకు ఒకే చోట వైద్య, పోలీసు, న్యాయ, కౌన్సెలింగ్ సేవలు అందించడమే 'సఖి' సెంటర్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. బాధిత మహిళలు భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఈ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

మహిళలపై జరిగే అత్యాచారాలు, గృహహింస కేసుల్లో వెంటనే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని పోలీసు, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాలను బలోపేతం చేసి ఆర్థిక స్వావలంబన దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, అదనపు కలెక్టర్లు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజలు తమ వివరాలు తామే నమోదు చేసుకునే సౌకర్యం అందుబాటులో ఉంది

## డోంగ్లి తహసిల్దార్ జీ.రంజిత్ కుమార్

**జుక్కల్ ఆర్సి ప్రజాజ్యోతి ఏప్రిల్ 28**

స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరు ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు,ఇప్పుడు ప్రజలే తమ వివరాలను తామే నమోదు చేసుకునేసౌకర్యం అందుబాటులో ఉందని డోంగ్లి తహసిల్దార్ రంజిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ! ఈ అవకాశాన్ని వినియోగించుకుని సులభంగా మీ కుటుంబ వివరాలను నమోదు చేసుకోండి.స్టెప్ బై స్టెప్ విధానంగా

వెబ్సైట్ ఓపెన్ చేసి సెల్ఫ్ ఇన్యుమెరేషన్ వద్ద తెలంగాణ ఎంపిక చేసి, క్యాప్టాచ్ ఎంటర్ చేసి వెరిఫై, ప్రొసీడ్ క్లిక్ చేయండి

వెల్కమ్ పేజీలో కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ నమోదు చేయండి.ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలి. వచ్చిన ఓటీపీ ఎంటర్ చేసి వెరిఫై ప్రొసీడ్ క్లిక్ చేయండి.

తరువాత మీకు నచ్చిన భాషను ఎంచుకోండి.మీ జిల్లా, పట్టణం/గ్రామం, పిన్ కోడ్ వివరాలు నమోదు చేయండి. మొబైల్ లో లొకేషన్ ఆన్ చేసి, మీ ఇంటి వద్ద రెడ్ మార్క్ సెట్ చేయండి.ఇళ్ల వివరాలకు సంబంధించిన 33



ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, ప్రీవివ్ ద్వారా చెక్ చేసి నమోదు చేయండి. నమోదు చేసిన తరువాత హెచ్ తో ప్రారంభమయ్యే 11 అంకెల ఎస్ఇ ఐడి వస్తుంది,దాన్ని స్క్రీన్‌షాట్ లేదా నోట్ చేసుకుని భద్రపరచండి.

# మహనీయుల జయంతోత్సవ సభను విజయవంతం చేయాలి

**రుద్రూర్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) :**

బోధన్ పట్టణంలో ఈనెల 30న ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జరగబోయే మహనీయుల జయంతోత్సవ సభను విజయవంతం చేయాలని ఆ కమిటీ బోధన్ డివిజన్ అధ్యక్షుడు నీరడీ ఈశ్వర్ పిలుపునిచ్చారు. మంగళవారం రుద్రూర్ మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బోధన్ డివిజన్ పరిధిలోని బహుజనులను జాగృతం చేసి మహనీయుల జయంతోత్సవాలను ప్రతి సంవత్సరం లాగే నెల చివరిలో నిర్వహించడం జరుగుతుందని,సభకు ముఖ్య అతిథిగా ప్రజా కవి వాగ్గేయ కళాకారులు,ఎమ్మెల్సీ గోరటి వెంకన్న వస్తున్నారు.అదే రోజు సాయంత్రం భారీ ర్యాలీ,సాంస్కృతిక కార్యక్రమాలు, బొంబాయి వారిచే అమ్మ, సమ్మ కార్యక్రమాలు ఉంటాయని కావున కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో ఎస్సి ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ గౌరవ అధ్యక్షులు పరిమి




కోటేశ్వరరావు, కో కన్వీనర్స్ సింగడే పాండు,నీరడి రవి,కమిటీ సభ్యులు దాసరి శ్యామ్,రాహుల్, అలోక్,విట్టల్,అంబేద్కర్ సంఘం నాయకులు నర్సింలు,కిషోర్,నవీన్,సురేష్,బబ్లు తదితరులు ఉన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ.. ఒకరికి తీవ్ర గాయాలు

**సదాశివనగర్, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామం నుండి వస్తూ కుప్రియాల్ చౌరస్తా వద్ద తమ గ్రామం వైపు వెళ్లే ప్రయత్నం చేస్తుండగా నిజామాబాద్ వైపు నుండి వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో కిందపడి గాయాల పాలైనట్లు సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్. తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కుప్రియాల్ గ్రామానికి చెందిన ఏలేటి రాజులు వయసు (46) సంవత్సరాలు తన ద్విచక్ర వాహనంపై అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామం నుండి తిరిగి వస్తుండగా కుప్రియాల్ చౌరస్తా వద్ద ఈ ప్రమాదంసంభవించినట్లు ఎస్సై తెలిపారు. వెంటనే బాధితుడిని కామారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించగా, ప్రస్తుతం చికిత్స కొనసాగుతుందని ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగించబడుతుందని ఎస్సై పుష్పరాజ్. తెలిపారు.



# ఇందిరమ్మ ఇండ్ల సందర్శన

## వేగవంతం పెంచాలని ఎంపీడీవో సూచన



**సదాశివనగర్, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం మూడేగం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ఎంపీడీవో సంతోష్ కుమార్. సందర్శించారు. ఇండ్ల నిర్మాణం చేపట్టే లబ్ధిదారులకు వేగవంతం పెంచాలని సూచించారు. తదనంతరం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నర్సరీ కేంద్రాన్ని సందర్శించి మొక్కలకు ఎండ లేని టైంలో ఉదయం సాయంత్రం నీరు అందించాలని మొక్కల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌడల్లి గంగాధర్. ఉప సర్పంచ్ పిల్లి గంగామణి

పాలకవర్గం సభ్యులు గ్రామ కార్యదర్శి ప్రవీణ్ కుమార్. ఫీల్డ్ అసిస్టెంట్ మహేందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డికి ఘన స్వాగతం...



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్28(ప్రజాజ్యోతి);**

ఎల్లారెడ్డి మండలంలోని ఆల్మాజిపూర్ గ్రామానికి చెందిన సుభాష్ రెడ్డి దగ్గర బంధువైన మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎల్లారెడ్డి మండలంలోని అల్మాజిపూర్ గ్రామంలో గల తన బంధువైన సుభాష్ రెడ్డి ఇంటిలో జరిగిన విందు కార్యక్రమానికి హాజరయ్యారు బారాస పార్టీలో చేరి తొలిసారి నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే సురేందర్ ,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య, మాజీ జడ్పీటీసీ ఉమన్నగారి మనోహర్ రెడ్డి, గోపాల్ పేట్ గ్రామా సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కకు సన్మానం

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 28. (ప్రజాజ్యోతి)**

మంత్రి సీతక్క పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియమంగళవారం కామారెడ్డి పట్టణ కేంద్రంలోని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసారీ సీతక్క పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ, కౌన్సిలర్లు,తాటి లావణ్య ప్రసాద్, మాజీ కౌన్సిలర్,సలీం, జమీల్,సాయిబాబా,క్రిడా అధ్యక్షులు, నర్సాగౌడ్,కాంగ్రెస్ నాయకులు, నవీన్, బల్ల శ్రీనివాస్, రాజశేఖర్, రాహుల్ ఉన్నారు.

